# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 28 ఫిబ్రవరి, 2026 | పేజీలు : 08


## జాడలేని ఆధార్‌కేంద్రం నిర్వాహకుడు

### ఆధార్ కేంద్రం కార్యాలయ గదికి తాళం




**ప్రజాపక్షం/టేకుమట్ల:** మండల కేంద్రంలోని తహసీల్ధార్ కార్యలయంలో నూతనంగా ఏర్పటు చేసిన ఆధార్ కార్యలయం ఎప్పటికి తాళం వేసి ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నాడని అసలు ఆధార్ కేంద్రం మండలంలో ఉన్నాట్ల లేనట్ల అని ఎంఆర్‌పిఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. ఈ సందర్బంగా ఆయాన మాట్లాడుతూ ఎన్నో ఎండ్ల నుంచి ఆధార్ కేంద్రం మండలంలో ఏర్పటు చేయాలని పలుమార్లు ఉన్నత అధికారులకు వినితి పత్రాలు అందించామని అధికారుల చోరవతో ఆధార్ కేంద్రం ఏర్పటు చేస్తే ఆధార్ కేంద్ర కార్యలయాన్ని ఎప్పటికి తాళం వేసి ఉండడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఆధార్ అప్‌డేట్ కోసం వచ్చే వృద్ధులు,చిన్న పిల్లలు ఆధార్ కేంద్రం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని గత్యంతరం లేక అనేక ఇబ్బందులు పడుతూ మళ్ళీ చిట్యాల,మొగుళ్ళపల్లి మండలంలోని ఆధార్ కేంద్ర కార్యలయాలకు వెళ్ళాల్సిన పరిస్థితి వచ్చిందని మండలంలో ఆధార్ కేంద్రం ఉన్న ఇలాంటి ఇబ్బందులు పడడం భాధకరం అని తక్షణమే సంభందిత అధికారులు పట్టించుకోని ఆధార్ కేంద్రం తెరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయాన కోరారు.

# అభివృద్ధి పనుల వేగవంతానికి చర్యలు

### తహసీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



**ప్రజాపక్షం/హనుమకొండ:** మండలంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను మరింత వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఆయా విభాగాలను గురించి కలెక్టర్ తహసిల్దార్ సదానందం ను అడిగి తెలుసుకున్నారు. పహాణీ పత్రాలు, కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీ తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి ఆయా విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ దశల్లో పురోగతిలో ఉన్న పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఈజీఎస్, పాఠశాలల్లో అభివృద్ధి పనులు, తదితర వివరాలను ఎంపీడీవో అనిల్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మండలంలో పురోగతిలో ఉన్న వివిధ అభివృద్ధి పనులను సంబంధిత శాఖల అధికారులు పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో అలసత్వం వహించొద్దని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు, కార్యాలయ ఉద్యోగులు ఉన్నారు.

### పదిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా

# సమగ్ర కార్యాచరణ



### కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో 10వ తరగతి ఉత్తమ ఫలితాల సాధనపై విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సబ్జెక్టుల వారీగా విద్యార్థుల ప్రతిభను విశ్లేషించి, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా గణితం, సైన్స్, ఇంగ్లీషు వంటి ప్రధాన సబ్జెక్టుల్లో తక్కువ మార్కులు సాధిస్తున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో రోజువారీ పరీక్షలు, వారాంత మోడల్ పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని తెలి పారు. పరీక్షలు అంటే భయం కలగకుండా, ఆత్మవిశ్వాసంతో నిర్భయంగా వ్రాసేలా ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ధైర్యం నింపాలని సూచించారు. తల్లిదండ్రులతో సమన్వయం పెంచి విద్యార్థుల హాజరు, అభ్యసన పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. జిల్లాను ఉత్తమ ఫలితాల సాధనలో ముందంజలో నిలిపేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేదల పాలిటి వరం

# సీఎం సహాయనిధి

### ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**ప్రజాపక్షం/తొర్రూరు :** అనారోగ్యంతో బాధపడే నిరుపేదలకు సీఎం సహాయనిధి వరంలాంటిదని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన నిరుపేదలకు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులకు చెందిన మొత్తం 87 మంది నిరుపేదలైన లబ్దిదారులకు రూ.43,50000ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్య చికిత్సలు, ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అత్యవసర సమయంలో ప్రతీ కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యత అని అన్నారు. సీఎం సహాయనిధి ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలు వైద్య చికిత్సల కోసం అప్పుల పాలవకుండా ప్రభుత్వం సహాయం అందిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్‌కుమార్, వైస్ చైర్మన్ సోమ రజిని, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్‌లు, పార్టీ సీనియర్ నాయకులు, లబ్దిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## తీగలవేణిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి



**ప్రజాపక్షం/గూడూరు:** మండల పరిధీలోని తీగలవేణి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా మంజూరైన ఆర్థిక సాయాన్ని అబ్దిదారులకు శుక్రవారం ఆ గ్రామ సర్పంచ్ రాజు నాయక్ అందజేశారు.గ్రామానికి చెందిన ఈసం నాగమ్మ అనారోగ్య కారణాలతో చికిత్స పొందగా ప్రభుత్వం ఆమేకు రూ 1.40,000 అక్షరాల లక్ష నలబై వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని మంజూరు చేసింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ప్రజాపతినిధులు నాగమ్మకు చెక్కును అందజేశారు.రాజు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా అనేక సవక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందేలా ప్రతి ఒక్కరి కుంటుంబం చల్లగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి కొరిక అని అన్నారు.ఓన్నో సంక్షేమ పథకాలు చేపట్టి తెలంగాణ ప్రజల కలలు నిజం కావాలని సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు.ఈకార్యక్రమంలో వేం పుల్లారెడ్డి ఉపసర్పంచ్ శోభ నాగన్న రాములు సారయ్య తదితరలు పాల్గోన్నారు.

## హెల్మెట్ ధరించండి సురక్షితంగా ఇల్లు చేరండి



**ప్రజాపక్షం/గూడూరు:** హెల్మెట్ ధరించి సురక్షితంగా మీ ఇంటి చేరాలని గూడూరు సిఐ సూర్యప్రకాష్ పిలుపునిచ్చారు.మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి స్థానిక ఎంపిడివో సీఐ సూర్యప్రకాష్ ఎస్సై గిరిధర్ రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై ప్రజలకు రహదారి భద్రతపై విస్తృత అవగాహన కల్పించారు.ఈసందర్భంగా సీఐ సూర్యప్రకాష్ మాట్లాడుతూ వాహనదారులు ప్రయాణ సమయంలో కనీస జాగ్రత్తలు పాటించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నాటుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించాలని వారు కోరారు.ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం మరియు అతివేగంతో డ్రైవింగ్ చేయడం వల్ల జరిగే ప్రాణనష్టాన్ని వివరిస్తూ అజాగ్రత్త వల్ల కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించడం కేవలం జరిమానాల భయం కోసం కాదని ప్రతి ఒక్కరూ సురక్షితంగా తమ గమ్యస్థానానికి చేరాలనే ఉద్దేశంతోనే ఈ అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని చేపట్టామని వారు పేర్కోన్నారు. ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చిరు.ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గోన్నారు.

### వితంతువులు, ఒంటరి మహిళల

# బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** గత పార్లమెంట్ సమావేశాల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రవేశపెట్టిన అనాథ వితంతువులు, ఒంటరి మహిళల (రక్షణ, పునరావాసం, సంక్షేమం) బిల్లు – 2025" కు రాష్ట్రపతి ఆమోదం లభించింది. ఈ బిల్లు అంశంపై భారత రాష్ట్రపతి పూర్తి సమాచారం పొందిన అనంతరం, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 117(3) ప్రకారం లోక్‌సభలో ఈ బిల్లును పరిశీలించేందుకు సిఫార్సు చేసినట్లు లోక్‌సభ సెక్రటేరియట్ అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి గారు లోక్‌సభ ప్రధాన కార్యదర్శికి పంపిన లేఖ ద్వారా తెలియజేశారు.గతేడాది డిసెంబర్ 6న పార్లమెంట్‌లో మహిళల సంక్షేమం, గౌరవం, భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో రెండు ప్రైవేట్ మెంబర్స్ బిల్లులను ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఆ ఘనత సాధించిన తొలి మహిళా ఎంపీగా డాక్టర్ కడియం కావ్య గుర్తింపు పొందారు. తాను ప్రవేశపెట్టిన బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించడం పట్ల వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య హర్షం వ్యక్తం చేస్తూ, అనాథ వితంతువులు, ఒంటరి మహిళల రక్షణ, పునరావాసం, సంక్షేమం కోసం ఈ బిల్లు కీలకంగా మారుతుందని స్పష్టం చేశారు.ఈ బిల్లు కేవలం చట్టపరమైన ఆమోదంతోనే ఆగిపోకుండా, కార్యరూపం దాల్చి, అనాథ వితంతువులు, ఒంటరి మహిళలకు ప్రత్యక్షంగా హక్కులు, భద్రత, సంక్షేమ ఫలాలు అందే వరకూ తాను నిరంతర పోరాటం చేస్తానని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.

## అంగరంగ వైభవంగా అకాడమిక్ ఫెయిర్



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** హన్మకొండ జిల్లాలో నారాయణ (కార్పొరేట్ ) స్కూల్ లో ఘనంగా అకాడమిక్ ఫెయిర్ కార్యక్రమం జరిపినట్లు ప్రిన్సిపల్ వి అలేఖ్య తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వానా ఇమ్రాన్ మాట్లాడుతూ అకాడమిక్ ఫెయిర్ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో ఉపయోగకరమైన కార్యక్రమం అని, అంతేకాకుండా ఇది కేవలం ప్రదర్శన మాత్రమే కాకుండా, విద్యార్థుల ప్రతిభను బయటకు తీసుకువచ్చే ఒక మంచి వేదిక అని అన్నారు.ప్రాక్టికల్ జ్ఞానం పెరుగుతుందని,పాఠ్యపుస్తకాలలో నేర్చుకున్న విషయాలను ప్రాజెక్టులు, మోడల్స్ ద్వారా ప్రాక్టికల్‌గా చూపించే అవకాశం లభిస్తుందన్నారు.అనంతరం ప్రిన్సిపల్ వి అలేఖ్య మాట్లాడుతూ.. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని,అంతేకాకుండా విద్యార్థులు తమ ప్రాజెక్టులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ముందు వివరించేటప్పుడు వారి ధైర్యం నమ్మకం పెరుగుతుందన్నారు. అనంతరం వైస్ ప్రిన్సిపల్ అనూష మాట్లాడుతూ సృజనాత్మకత, అభివృద్ధి, కొత్త ఆలోచనలు, కొత్త నమూనాలు రూపొందించడానికి విద్యార్థులు ప్రేరణ పొందుతారని,అదేవిదంగా కమ్యూనికేషన్ నైపుణ్యాలు మెరుగుపడతాయని,తమ ఆలోచనలను స్పష్టంగా చెప్పడం నేర్చుకుంటారని అన్నారు.జట్టు భావన పెంపొందుతుందని,గుంపుగా పని చేయడం ద్వారా సహకారం, బాధ్యత, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయాన్నారు. పరిశోధనా దృష్టి పెరుగుతుందని,సమాచారం సేకరించడం, విశ్లేషించడం, సమర్పించడం వంటి నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వి అలేఖ్య, కో ఆర్డినేటర్స్ సాయి కృష్ణా, శ్యామల, శిరీష, సాఫ్ట్ స్కిల్ సిగ్మెంట్ లాక్వతి, వైస్ ప్రిన్సిపల్ అనూష, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

**నడికూడ/ప్రజాపక్షం:** తెలంగాణలో రాష్ట్రములో (యాసంగి సీజన్) యాసంగి సాగు పనులు దాదాపు చివరి దశకు చేరుకున్నా,పెట్టుబడి సాయం అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం రైతులను ఎప్పుడూ ఆదుకునేది రైతులకు రైతు భరోసా నిధుల విడుదల చేయాలని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పోచంపల్లి రఘుపతి కోరుతూ వారు మాట్లాడుతూ కెసిఆర్ హయంలో సకాలంలో రైతులకు ఎరువులు రైతుబంధు నిధులు సక్రమంగా అందేవి అన్నారు కాంగ్రెస్ హయాంలో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారని మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే నిధులు వేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం నిధులు విడుదల చేయాలని మాది రైతు ప్రభుత్వం అంటున్నారు రైతులకు భరోసా నిధులు విడుదల చేస్తలేరు.. రైతులను ఆదుకోనప్పుడు ప్రభుత్వం రైతు ప్రభుత్వం ఎలా అవుతుందని ప్రశ్నిస్తున్నానని అలాగే రైతులు విత్తనాలు,ఎరువుల కొనుగోలు సమయానికి డబ్బు అందకపోవడం వల్ల వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని రైతుల పట్ల చిన్న చూపు చూడవద్దని సాగులో ఉన్న ప్రతి ఎకరాకు సాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని తెలిపారు.

## ప్రత్యేక వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** పవర్ గ్రిడ్ సదరన్ రీజన్–I, డిక్కీ సంయుక్తంగా శుక్రవారం ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 01:30 గంటల వరకు హనుమకొండలోని అశోక హోటల్ లో ప్రత్యేక వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వ కొనుగోలు అవకాశాలపై అవగాహన కల్పించడం, టెండర్ విధానాలపై మార్గదర్శనం ఇవ్వడం, విద్యుత్ రంగంలో వ్యాపార అవకాశాలను పరిచయం చేయడం కాగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిక్కి జాతీయ మహిళా అధ్యక్షురాలు అరుణ దాసరి, పవర్ గ్రిడ్ సీనియర్ జనరల్ మేనేజర్ పి.ఎస్.ఎన్. శర్మ, జనరల్ మేనేజర్లు రాములు నాయక్, చంద్రమౌళి,చెంద్రశేఖర్, డిక్కి తెలంగాణ రాష్ట్ర సమన్వయకర్త నారాయణ దాసరి, డిక్కి వరంగల్ ప్రాంతీయ సమన్వయకర్త పైసా శరత్, డిక్కి నెక్స్ట్ జెన్ కన్వీనర్ అరుణ్ కుమార్, నూతనంగా నియమితులైన డిక్కి కౌన్సిల్ సభ్యుడు రెడ్యానాయక్, వరంగల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజారామ్ తదితరులు పాల్గొన్నారు. పిఎస్ఎన్. శర్మ తన ప్రసంగంలో పవర్ గ్రిడ్ సంస్థ ఎస్సీ, ఎస్టీ వ్యాపారవేత్తలకు ప్రోత్సాహం అందించడానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ తెలంగాణలో సమగ్ర పారిశ్రామిక అభివృద్ధికి, ప్రభుత్వ రంగ సంస్థలు–పారిశ్రామికవేత్తల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడానికి ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది.

## ఉద్యోగులకు విరమణ తప్పనిసరి



**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలోని కమలాపురం ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న బైరెడ్డి రమాదేవి ఎస్‌జిటి ఉద్యోగ విరమణ కార్యక్రమం శుక్రవారం కమలాపురం ఉన్నత పాఠశాల ఆవరణలో లో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అర్క నర్సింగరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఎంఈఓ పొదేం మేనక హాజరై విద్యార్థులకు విద్యను బోధించిన విధానాన్ని ఆమె తోటి ఉపాధ్యాయులతో నడుచుకున్న తీరు రమాదేవిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు గడ్డి శ్రీనివాస్, టిఆర్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు యాకుబురెడ్డి, శ్రీరంగం మండల టీఎస్‌పిఆర్టియు అధ్యక్షుడు చంద భద్రయ్య తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు రమాదేవికి శాలువాలతో పూల బొకేలతో అభినందనలు తెలిపారు.

## వివాహ వేడుకకు హాజరైన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/మంగపేట:** తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు శుక్రవారం మంగపేట మండలం రామచంద్రుని పేట (సంఘంపెల్లి) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి ఆకుతోట వెంకన్న పుష్పలత చిన్న కుమారుడు విష్ణు కుమార్ సుప్రియ ల వివాహనికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మిర్చి టాస్క్ పోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి, సాంబశివరారెడ్డి, అయ్యోరి యాణయ్య, వెంగల బుచ్చిరెడ్డి, చౌలం వెంకటేశ్వర్లు, కోడం బాలకృష్ణ, జిల్లా మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ భవనా నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలంలోని కుదురుపల్లి గ్రామపంచాయితీ నూతన భవన నిర్మాణానికి సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి శుక్రవారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చల్ల సమ్మి రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయితీ నూతన భవన నిర్మాణానికి 20 లక్షలు మంజూరయ్యాయని అన్నారు.త్వరలో భవన నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించాడానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అముర్రాజి యశోద రవి,వార్డు సభ్యులు మారబోయిన రాజు,మారబోయిన మౌనిక రాజశేఖర్,సోయం శశికాంత్,గోగుల మాధవి మధుకర్,గోగుల నాగేందర్,కార్యదర్శి ఇందిర,వర్క్ ఇన్స్‌పెక్టర్ కృష్ణ,గ్రామ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే ప్రాథమిక లక్ష్యం

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** 15వ వార్డ్ ప్రజల ఆరోగ్యం ప్రథమ లక్ష్యం అని భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ అన్నారు. ఇందిరానగర్, కాకతీయకాలనీ లో సంపూర్ణ సురక్ష ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపు కి ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ టీఎస్ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి శీలపాక హరీష్ ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ ను శాలువా, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ, భూపాలపల్లి మున్సిపాలిటీ 15 వార్డ్ లో ఎప్పుడు ఏ సమస్య ఉన్న నేను నిరంతరం అందుబాటులో ఉంటానని, నేను నాయకుడిగా కాకుండా మీ సేవకుడిగా ఉంటానని అన్నారు. అందులో భాగంగానే 15 వార్డ్ లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి పేద ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఇటువంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మండల నాయకులు, కాలనీ వాసులు ధోర్నాల భార్గవ్, ధోర్నాల భరత్, పసుల కుమార్ మేధరి శ్రీను, శీలపాక నరేష్, ధోర్నాల సారయ్య, రేణుకుంట్ల రాజ్ కుమార్, కుమ్మరి అనిల్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/కొడకండ్ల:** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సంక్షేమ పథకాల చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి పాల్గొని కొడకండ్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 12 మంది లబ్దిదారులకు కలిపి రూ.12,10,116 విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేశారు. అదేవిధంగా 45 మంది లబ్దిదారులకు రూ.18లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఆడ పిల్లల వివాహ సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గించేందుకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఎంతో ఉపయుక్తమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్, మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్, ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు, సంబంధిత అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఇటీవల జరిగిన గ్రామ పంచాయితి ఎన్నికలలో మండలంలోని గబ్బెట గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ కూటికంటి ఉపేంద్ర అనిల్ కుమార్‌గౌడ్ శుక్రవారం శ్రీ మాత ఎల్లమ్మ గుడికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జగదీష్ చందర్‌రెడ్డి విచ్చేసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆశీస్సులతో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కూటికంటి ఉపేంద్ర అనిల్‌కు తోడుగా ఉంటూ, గబ్బెబట గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, కంచనపల్లి గ్రామ సర్పంచ్ అబ్రహం, జనగామ వ్యవసాయ మార్కెట్ డైరక్టర్ సిద్దేశ్, గబ్బెట గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్వామి వారి కళ్యాణానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కడవెండి శివారు దేవుని గుట్ట తండా గ్రామంలో జరిగే శ్రీ వానకొండయ్య లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మహోత్సవానికి రావాలని కోరుతూ పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల శస్వినిరెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. శుక్రవారం దేవాదాయ కమిటి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి కళ్యాణ వేడుకలకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు సంపత్ కుమార్ చార్యులు, దేవాదాయ కమిటి చైర్మన్ పెద్ది రమేష్ గౌడ్, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## రామాలయంలో దొంగతనం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రంలోని సీతా రామచంద్ర స్వామి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులచే అమ్మవారి పుస్తెలు, బంగారు చైన్, దాదాపు రూ.1లక్ష విలువ గల 17 గ్రాముల బంగారం చోరీకి గురైందని ఆలయ పూజారి పొడిచేటి వెంకన్న చార్యులు ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ రామారావు అన్నారు.

# ఉపాధ్యాయ వేతనాలపై విద్యా కమిషన్ వ్యాఖ్యలు బాధాకరం




**ప్రజాపక్షం/తొర్రూరు :** తెలంగాణ విద్యా కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన ఎడ్యుకేషనల్ పాలసీ ఫర్ తెలంగాణ 2026 రిపోర్టులో టీచర్లకు వేతనాలు ఎక్కువగా ఉన్నాయి అనే అంశాన్ని చేర్చడం అత్యంత బాధాకరమని ఎస్టీయూ టీఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కొరవి సుధాకరాచారి అన్నారు. శుక్రవారం తొర్రూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా కమిషన్ వ్యాఖ్యలు ఉపాధ్యాయుల్లో మనోవేదన కలిగించడంతో పాటు వారి వృత్తి గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. సమాజంలో ఉపాధ్యాయులపై తప్పుడు సంకేతాలు వెళ్లే ప్రమాదం ఉందన్నారు. భారతదేశంలో పలు రాష్ట్రాలతో పాటు వివిధ దేశాల్లో ఉపాధ్యాయ వేతనాలు తెలంగాణ రాష్ట్రం కంటే ఎక్కువగా ఉన్నాయని గుర్తు చేశారు. విద్యా కమిషన్ తమ పరిధి దాటి ఈ విధంగా ప్రస్తావించడం ఎంత వరకు సమంజసమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మూడేళ్లుగా పీఆర్సీ, నాలుగు డీఏలు, పెండింగ్ బిల్లులు రాక ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఉపాధ్యాయ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం అయ్యేంత వరకు ఎస్టీయూ టీఎస్ పోరాటాలు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో ప్రసాద్, శ్రీరాములు, యాకయ్య, శ్రీనివాస్, రమేశ్, ఎస్టీయూ ప్రతినిధులు పాల్గొన్నారు.

## యువత రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



**ప్రజాపక్షం/తొర్రూరు :** యువత వాహనాలను నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తొర్రూరు డీఎస్పీ క్రిష్ణ కిశోర్ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డీఎస్పీ క్రిష్ణ కిశోర్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం కళాశాల ఎన్ఎస్ఎస్, తొర్రూరు పోలీస్ శాఖ వారిచే నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శాంతికుమార్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా డీఎస్పీ క్రిష్ణ కిశోర్ పాల్గొని మాట్లాడుతూ యువత వాహనాలను నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనంపై వెళ్తున్న సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఫోన్ మాట్లాడవద్దని సూచించారు. సెల్‌ఫోన్లు మాట్లాడుతూ వాహనాలు నడపడం వలన అనేక ప్రమాదాలు జరిగి ఎందరో తమ ప్రాణాలను కోల్పోతున్నారని, అంతేకాకుండా ఎదుటివారిని ప్రమాదాలకు గురి చేస్తున్నారని అన్నారు. తప్పనిసరిగా సీట్ బెల్టు పెట్టుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించి వాహనాలను నడపాలన్నారు. తొర్రూరు సీఐ గణేశ్ మాట్లాడుతూ యువత రోడ్డు భద్రతను బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. వాహనాలను నడిపేటప్పుడు మద్యం సేవించి వాహనాలను నడపవద్దన్నారు. సురక్షితంగా ప్రయాణించి తమ తమ ఇండ్లకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.సునీల్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ జి.సుజాత, ప్లేస్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ శారద, డాక్టర్, విజయ్, డాక్టర్ రజిత, డాక్టర్ రాధిక, వెంకన్న, నగేశ్, బాబు, సోము, దుర్గా భవాని, హిమబింధు, రవీందర్, ఎన్ఎస్ఎస్ విద్యా వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో విద్యావాహిని సంస్థ అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా అవకాశాలు కెరీర్ గైడెన్స్ కార్యక్రమం శుక్రవారం 27న రాజుపేట తిమ్మంపేట ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల భవిష్యత్ నిర్మాణానికి దోహదపడే విధంగా విద్యా అవకాశాలు కెరీర్ గైడెన్స్ పై ఒక ముఖ్యమైన అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని విద్యా వాహిని సంస్థ ఫౌండర్స్ బూర అశోక్ గాందెర్ల నర్సింగ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులకు ఉన్నత విద్యలో అందుబాటులో ఉన్న అవకాశాలు ప్రభుత్వ ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు స్కాలర్ షిప్‌లు ఆర్థిక సహాయ పథకాలు స్టార్టప్‌లు ఇన్నోవేషన్ నైపుణ్యాభివృద్ధి గ్రామీణ విద్యార్థులకు అందుబాటులో ఉన్న ప్రత్యేక ప్రోగ్రామ్‌లు కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతాల పిల్లలకు ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్ దిశను చూపుతాయని వారు పేర్కొన్నారు. గత 15 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాల లోటును తగ్గించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఏఐ టెక్నాలజీ రంగంలో జరుగుతున్న వేగవంతమైన మార్పులు భవిష్యత్తులో విద్యా విధానంపై వాటి ప్రభావం ఏఐ వల్ల వచ్చే కొత్త కెరీర్ మార్గాలు వంటి అంశాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

**ప్రజాపక్షం/తొర్రూరు :** బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను, నాయకులను ఏ కష్టమొచ్చిన కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలుపొందిన బీఆర్ఎస్ పార్టీ వార్డు కౌన్సిలర్లను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ తొర్రూరు పట్టణాన్ని బీఆర్ఎస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి జరిగిందే తప్ప కాంగ్రెస్ పార్టీ ఏమి చేయలేదన్నారు. ఓట్ల కోసం ఏడ్చిన చరిత్ర వారిదని, తాను ఓట్ల కోసం ఏడవలేదని, నా కార్యకర్తల కష్టాన్ని కాంగ్రెస్ పార్టీ వృథా చేసిందని కన్నీళ్లు పెట్టుకున్నానని చెప్పారు. కేసీఆర్ హయాంలో తొర్రూరు అభివృద్ధి కోసం మంజూరైన పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. కనీసం రెండున్నర ఏండ్లలో కాంగ్రెస్ పార్టీ ఏమి అభివృద్ధి చేశారో నిరూపించుకోవాలన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార బలంతో కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. ఎంపీ కడియం కావత్య ఎక్స్ అఫిషియో ఓటుపై కోర్టులో కొట్లాడుతామన్నారు. ప్రజల్లో గెలిచింది బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. లాటరీ ద్వారా మోసం చేసి గెలిచిన చైర్మన్ అయిన కాంగ్రెస్ పార్టీకి త్వరలోనే కోర్టు ద్వారా సమాధానం చెబుతామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన వార్డు కౌన్సిలర్లను సన్మానించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి పాత్రల వంటలు ఆరోగ్యానికి మేలు



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మట్టిపాత్రలతో చేసిన వంటలు ఆరగ్యానికి మేలు చేస్తాయని బయో సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నేషనల్ గ్రీన్ కార్ప్ డైరెక్టర్ ఆదేశాల మేరకు జాతీఈయ సైన్స్ దినోత్సవ వేడుకలను జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కుమ్మరి వారితో కుండల తయారీ విధానాన్ని విద్యార్థులకు వివరిస్తూ సారె (చక్రం) తిరిగే విధానంతో కుండలు తయారీపై అవగామన కల్పించారు.సైన్స దినోత్సవాన్ని పురస్కరించుకుని మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైన మట్టి పాత్రలు వాడాలని అన్నారు.ప్రాచీన కాలంలో మట్టిపాత్రలు ఉపయోగించి ఆరోగ్యంగా ఉండేవారని అన్నారు.మట్టి పాత్రలతో ఆరోగ్యంతో పాటు కుటీర పరిశ్రలు బలపడతాయని అన్నారు.ప్రస్తుతం నేటి ఆధునిక యుగంలో ఇత్తడి,స్టీల్ అల్యూమనియం పాత్రలు వాడకం వల్ల అనారోగ్యాలు కొని తెచ్చుకుంటున్నామని అన్నారు.కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల వేతనాలు ఎక్కువ అనడం అనుచితం

**ప్రజాపక్షం/గూడూరు:** రాష్ట్ర ప్రభుత్వ ఇటీవల విడుదల చేసీన ఎడ్యుకేషన్ పాలసీ ఫర్ తెలంగాణ 2026 నివేధికలో ఉపాధ్యాయులు వేతనాలపై చేసిన వ్యాఖ్యలు అత్యంత అనుచితమని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటీఎఫ్) మహబూబాబాద్ జిల్లా శాఖ తీవ్రంగా ఖండించింది ఉపాధ్యాయులకు ఇచ్చే వేతనం దేశ భవిష్యత్తు కోసం చేసే పెట్టుబడి అని దానిని ఎక్కువ అని పేర్కొనడం ఉపాధ్యాయ లోకాన్ని అవమానించడమేనని జిల్లా అధ్యక్షులు నెల్లుట భాస్కర్ మండి పడ్డారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా కమిషన్ నివేదికలోని ప్రతిపాదనలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసరాల ధరలు ద్రవ్యోల్పణం పెరుగుతున్న నేపథ్యంలో జీవన వ్యయానికి మార్కెట్ ప్రనమాణాలతో పోల్చి ఉపాధ్యాయుల వేతానాలను తక్కువ చేసి చూపడం వాస్తవ విరుద్దమని అన్నారు. దశాబ్దాల తరబడి పదోన్నతల కోసం ఎదురు చూస్తున్న ఉపాధ్యాయులకు సీనియారిటి ఆధారంగానే ప్రమోషన్లు ఇవ్వాలని పారామీటర్ల పేరుతో కొత్త నిబంధనలు తీసుకురావడం సర్వీస్ రూల్స్‌కు వ్యతిరేకమని స్పష్టం చేశారు.ప్రధానోపాధ్యాయుల పోస్టులు 50 శాతం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయాలన్న ప్రతిపాదనను విరమించుకోవాలి. ఈసమావేశంలో డీటీఎఫ్ జిల్లా నాయకలు ఎపాధ్యా యులు పాల్గోన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి దయాకర్‌రావు పరామర్శ

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని విస్నూర్ మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మాటూరి యాకయ్య తండ్రి నారాయణ ఇటీవల మృతిచెందడంతో కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శుక్రవారం పరామర్శించారు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన మల్లేశం మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని ఆయన అన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు పి నవీన్, నాయకులు అశోక్ రెడ్డి, నాగిరెడ్డి, యాకయ్య, సురేష్, భూపాల్‌రావు, వేణు, రమేష్‌రావు, సురేష్, భద్రయ్య, కిరణ్, గణేష్, తదితరులున్నారు.

## ఐకెసి భవనానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని షాపల్లి గ్రామంలో వివో భవనానికి సర్పంచ్ తాళ్లపల్లి సుభాష్ చంద్రబోస్ భూమి పూజ చేయడం జరిగింది. తమ కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి వారికి ప్రభుత్వం ద్వారా ఈ భవనాన్ని కెటాయించినందుకు షాపల్లి గ్రామ మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితి సెక్రటరీ విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ మండల యాదగిరిగౌడ్, ఉప సర్పంచ్, ఏపీఎం కుమారస్వామి, మహిళా సంఘం సీసీ నర్సింగం, సీఏ మమత, వివో అధ్యక్షురాలు తాళ్లపల్లి పద్మ, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్థులు, గ్రామ పంచాయితి సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ ఆజాద్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/నెక్కొండ :** ఆంగ్లేయులపై అసమాన పోరాటం సాగించి, దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో అమరుడైన విప్లవయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ జయంతి సందర్భంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో వివిధ ప్రాంతాల్లో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, యువజన కాంగ్రెస్ నాయకులు చల్లా శ్రీపాల్‌రెడ్డి, కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి, ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు, తదితరులు వేర్వేరు చోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఆజాద్ త్యాగస్ఫూర్తి నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. స్వేచ్ఛా సమరయోధుల ఆశయాలను సాకారం చేయడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. దేశభక్తి, ధైర్యసాహసాల ప్రతీకగా నిలిచిన ఆజాద్ జీవితం యువతకు మార్గదర్శకమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బక్కీకి పలువురి పరామర్శ



**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొం డ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ ఇటీవల ప్రమాదవశాత్తు కాలు ఫ్రాక్చర్ కావడంతో విశ్రాంతి తీసుకుంటుండగా, నెక్కొండ మండల కాంగ్రెస్ నాయకులు ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆవుల శ్రీనివాస్, లావుద్య తిరుమల్ చౌహాన్, కోశాధికారి కొల్లి వెంకట సుబ్బారెడ్డి, నర్సంపేట న్యాయస్థానం ఏజిపి బండి శివకుమార్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, బాల్నే ప్రశాంత్, ఉల్లేరావు ప్రభాకర్, తమ్మిశెట్టి సాంబయ్య, కంటేం విజేందర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బక్కి అశోక్ పార్టీ బలోపేతానికి చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఆయన త్వరగా కోలుకొని తిరిగి ప్రజా సేవలో నిమగ్నం కావాలని ఆకాంక్షించారు.

## మృతుని కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/కాళేశ్వర :** మహాదేవపూర్ మండలంలోని పల్గుల గ్రామంలో ఇటీవల కొట్టె అంకులు మరణించగా శుక్రవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు శ్రీనివాస రావు, స్థానిక బిఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించరా..?

### ఇంకెంతకాలం వాయిదాలు వేస్తారు.

### చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వెంకట్రాములు



**ప్రజాపక్షం/వరంగల్ :** శాసనసభ ఎన్నికల ముందు చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి సహకార వ్యవస్థను పటిష్టపరిచి చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ళ రెండు నెలలు దాటి నా ఎన్నికలు నిర్వహించకుండా తాత్సారం చే యడాన్ని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు విమర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు జరిగి 12 ఏళ్లు గడిచిన ఎన్నికలు నిర్వహించకుండ సహకార సంఘాలను నిర్వీర్యం చేయడం దారుణమన్నారు. రాష్ట్ర ము ఖ్యమంత్రికి, చేనేత శాఖామంత్రి కి అనేక సార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఎన్నికలు నిర్వహిస్తామని హామీలు ఇస్తున్నారు తప్ప అమలు జరపడం లేదన్నారు. చేనేత పరిశ్రమకు సహకార సంఘం ప్రాణనాడి వంటిదని, దా నిపై నిర్లక్ష్య ధోరణి విడనాడాలన్నారు. సహకార వ్యవ స్థ ద్వారా చేనేత రంగం అభివృద్ధి చెందుతుందని, కార్మికులకు ఉపాధి లభించి వారి జీవితాలలో వెలుగులు నిండుతాయని ఆశించిన ఆచార్య కొండా లక్ష్మ ణ్ బాపూజీ కన్న కలలు నేటికి కలలుగానే మిగిలాయన్నారు . కేంద్ర, రాష్ట్ర పాలకుల పెట్టుబడి దారి మిల్లు యజమానుల అనుకూల విధానాలతో చేనేత పరిశ్రమ తీవ్రమైన సంక్షోభానికి గురై నేతన్నలు పడుతున్న బాధలు వర్ణనాతీతమన్నారు . కార్మికులకు సరై న పనులు లేక, పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లు లేక ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్యాలతో దుర్భరంగా జీవిస్తున్నారన్నారు. చేనేతపై జీఎస్టీ తొలగించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తామని, కేంద్రం రద్దు చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వమే జిఎస్టి భరిస్తుందని చెప్పిన ముఖ్యమంత్రి మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. చేనేత కార్మికులకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలను , సంక్షేమ పథకాలను సంపూర్ణంగా అమలు జరపాలని డిమాండ్ చేశారు. తక్షణమే సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని , టెస్కోకు పాలక మండలిని నియమించాలని, సహకార వ్యవస్థను పటిష్ట పరచాలని, కార్మికుల పెన్షన్ రూ.5వేలకు పెంచి అమలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రాజకీయ ప్రతీకారానికి సాధనాలుగా ఇడి, సిబిఐలు

### సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి విమర్శ



**ప్రజాపక్షం/వరంగల్ :** సిబిఐ, ఈడి వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రతీకారానికి సాధనాలుగా మార్చడం దేశ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి విమర్శించారు. ఇటీవల ఢిల్లీ ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పుపై స్పందిస్తూ మాట్లాడుతూ అరవింద్ కేజ్రీవాల్, మనిష్ సిసోడియా తోపాటు ఇతర 23 మంది నిందితులను లిక్కర్ పాలసీ కేసులో విడుదల చేయడం, సీబీఐ వద్ద సరైన ఆధారాలు లేవనే విషయాన్ని స్పష్టంగా చూపిస్తోందని పేర్కొన్నారు. కోర్టు సిబిఐ దర్యాప్తులో తీవ్రమైన లోపాలు, తప్పుడు ఆరోపణలు ఉన్నాయని గమనించి, దర్యాప్తు అధికారులపై శాఖాపరమైన విచారణకు కూడా ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. నిందితులు నెలల తరబడి జైలులో గడిపారని, వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారి ప్రతిష్ఠ దెబ్బతిందని, రాజకీయ జీవితాలను లక్ష్యంగా చేసుకున్నారని, ఇవన్నీ బీజేపీ రాజకీయ ప్రత్యర్థులను అణచివేసి అధికారాన్ని కాపాడుకోవాలనే స్వార్థపూరిత రాజకీయ అజెండాకు భాగమని విమర్శించారు. దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడితే, అది వ్యక్తులపై మాత్రమే కాదు, ప్రజాస్వామ్య వ్యవస్థపైనే దాడి చేసినట్లేనన్నారు. ఈ అధికార దుర్వినియోగంపై బాధ్యులను నిలదీయాలని, దేశ ప్రజాస్వామ్య సంస్థల స్వతంత్రతను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.

# నేడు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మహాసభ



**ప్రజాపక్షం/వరంగల్ :** తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాలుగవ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియూసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా పిలుపునిచ్చారు. నేడు (శనివారం) వరంగల్ సికేఎం హాస్పిటల్ నుంచి ఉదయం 11 గంటలకు ర్యాలీ ప్రారంభించడం జరుగుతుందని, అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.ఈ సందర్భంగా రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూఏళ్ల తరబడి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఉద్యోగులను తక్షణమే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత లేకున్నా అరకొర వేతనాలతో శ్రమ దోపిడీకి గురవుతున్న ప్రభుత్వ ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగులను తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు సేవ చేస్తున్నారన్నారు. సమాన పనికి సమాన వేతనం అందించాలని 2016 సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి దశాబ్దాలు గడుస్తున్న కోర్టు తీర్పులను కూడ అమలు చేయకపోవడం ఎంతో బాధాకరమన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ వైద్యరంగంలో ఏజెన్సీల విధానం ద్వారా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ సిబ్బంది వేతనాలు అందిస్తున్నారని దీనిద్వారా ఏజెన్సీల కాంట్రాక్టర్లు లబ్ధి పొందుతున్నారే తప్ప ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులు వారి సంక్షేమం ప్రభుత్వ ఖజానా గ ణాంకాల్లో లెక్కలు తప్ప క్షేత్రస్థాయిలో కాంట్రాక్టు ఉ ద్యోగుల బతుకులు ఆగమవుతున్నాయని ఆవేదన వ్య క్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఏజెన్సీల విధా నం రద్దుచేసి తక్షణమే ప్రత్యక్ష కార్పొరేషన్ ఏర్పాటు చేసి నేరుగా జీతభత్యాల అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలతో పోల్చుకుంటే హాస్పిటల్ చిరు ఉద్యోగులకు వచ్చే వేతనాలు ఏమాత్రం సరిపోవటం లేదని, కనీస వేతనం రూ. 26వేలు అందించాలని డిమాండ్ చేశారు.

# దోమల నివారణకు పిచికారీ కార్యక్రమం

**ప్రజాపక్షం/నెక్కొండ :** నెక్కొండ మండల కేంద్రంలో శుక్రవారం తెల్లవారుజామున గ్రామ పంచాయతీ సిబ్బంది దోమల నివారణకు ప్రత్యేకంగా మందు పిచికారీ కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్ పెండ్యాల ప్రసాద్, కార్యదర్శి దయ్యాల సదానందంలు సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. వీధులన్నింటిలో ఫాగింగ్ యంత్రాల ద్వారా మందు పిచికారీ చేయడంతో కొద్దిసేపు దట్టమైన పొగ కమ్ముకుంది. వర్షాకాలం, నీరు నిల్వ ఉండే ప్రాం తాల్లో దోమల ప్రబలత పెరగకుండా ముంద స్తు జాగ్రత్తగా ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని గ్రామ పంచాయతీ సిబ్బంది సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామంలో పరిశుభ్రత, దోమ్ల నియంత్రణపై పంచాయతీ తీసుకుంటున్న చర్యలకు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వార్డుల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరిస్తాం



**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట మున్సిపాలిటి పరిధిలోని వార్డులలలో పేరుకపోయిన సమస్యలను పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ అన్నారు. నర్సంపేట మున్సిపాలిటి పరిధిలోని 7,8,23వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్, కౌన్సిలర్లు దొంగల రజిత, వేల్పుల శ్రీలతలతో కలిసి శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ పర్యటించారు. ఈసందర్భంగా చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు, నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట మున్సిపాలిటి పరిదిలోని 7,8, 23వ వార్డులలో పర్యటించి వార్డుల సమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. వార్డుల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అసంపూర్తిగా ఉన్నటువంటి మురుగునీటి కాలువలను నిర్మించి వార్డులలో ఎలాంటి సమస్య లేకుండా చూస్తామని, అదేవిధంగా సిసి రోడ్ల నిర్మాణం చేసి పారిశుధ్య సమస్య లేకుండా నిరంతరము వార్డులో మున్సిపల్ కార్మిక సిబ్బందితో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాట భాస్కర్, కాంగ్రెస్ కౌన్సిలర్లు మాదాసి రవి, బాణాల ప్రసన్నశ్రీనివాస్, కాంగ్రెస్ట నాయకులు, వార్డు ఆఫీసర్లు, వార్డు జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ



**ప్రజాపక్షం/రాయపర్తి :** మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పిఏసిఎస్ మాజీ చైర్మన్ కురిమిండ్ల సోమేశ్వర్‌రావు తల్లి కురుమిండ్ల అమృతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆమె చిత్రపటానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన బిఆర్‌ఎస్ నాయకులు పోగుల కొండ వేణు అనారోగ్యంతో హాస్పటల్‌లో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్, మాజీ ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, మాజీ జడ్పిటిసి రంగు కుమార్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, లేతాకుల రంగారెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, ఐత రాంచందర్, ఐత రవి, ఐత జంపి, పిరని రాజు, తదితరులు పాల్గొన్నారు.

## స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/రాయపర్తి :** మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కంది రశ్మినివర్ష, డిఈఓగా గారె నితీస్, ఎంఇఒగా బొమ్మెర సాయి ప్రియ, కాంప్లెక్స్ హెచ్ఎంగా అయిత శివకృష్ణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా నందిత, లాస్య, రుత్విక, ప్రేమ్‌చంద్, అయాన్, తేజ, శాన్వి, అశ్విత్ కుందన, స్ఫూర్తి, తస్లీమా, రోహిణి, వీణ, చైత్ర, దీక్షిత్, సాయిచరణ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్, ఉపాధ్యాయులు స్వాతి, శ్రీదేవి, మురళి, వివేక్, నరేష్, రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ సత్యగ్రహ దీక్షలో అంజిని

**ప్రజాపక్షం/నేలకొండపల్లి:**ఢిల్లీలో జరిగిన సత్యగ్రహాదీక్ష లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజిని పాల్గొన్నారు. ఏఐ సమ్మిట్ సందర్భంగా యువజన కాంగ్రెస్ ను దేశ వ్యాప్తంగా దోషిగా చిత్రకరించే ప్రయత్నంలో అక్రమ అరెస్టులు చేయటాన్ని నిరసిస్తూ ఢిల్లీలో చేపట్టిన సత్యగ్రహ దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంజిని మాట్లాడారు. జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చీబ్ ను అక్రమంగా అరెస్ట్ చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. ఢిల్లీ లో గత నాలుగు రోజులుగా దీక్ష లు చేపట్టినట్లు తెలిపారు. దశల వారీగా రాష్ట్రంలో కూడ ఆందోళన లు చేపడతామని పేర్కొన్నారు.

# నేడు సీజ్ చేసిన ఇసుక వేలం

**ప్రజాపక్షం/రామాయంపేట:**అక్రమంగా డంపు చేసిన ఇసుకను స్వాదీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు శనివారం వేలం వేయనున్నారు. గత సంవత్సరం డిసెంబర్ 31న మండలంలోని జాన్సీ లింగాపూర్ శివారులో అక్రమంగా ఇసుక డంపు చేశారన్న సమాచారంతో అధికారులు అక్కడికి చేరుకొని 16 ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేసి రామాయంపేట తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు. అట్టి ఇసుకను మైనింగ్ అధికారుల ఆదేశాల మేరకు శనివారం వేలం వేయడం జరుగుతుందని ఆసక్తిగల వారు వేలం పాల్గొనాలని తహశీల్దార్ రజనికుమారి కోరారు.

**పట్టణంలో అక్రమ డంపుల పరిస్థితి ఏమిటి..?**

సీజ్ చేసిన ఇసుక డంపులను వేలం వేయనున్నట్లు ప్రకటన జారీ చేయడంతో మరోసారి రామాయంపేటలో అక్రమ ఇసుక వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన ఇసుకను స్వాదీనం చేసుకున్నామని అధికారులు చెబుతున్నప్పటికి పట్టణ పరిదిలో బారీగా ఇసుక డంపులు కనిపిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తుంది. కొందరు వ్యక్తులు రాత్రి వేళ అక్రమంగా ఇసుకను దిగుమతి చేసుకొని పగటిపూట బహిరంగంగానే అధిర ధరలకు విక్రయాలు జరుపుతున్నా అధికారులకు కనిపించడంలేదా అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అ క్రమ ఇసుక డంపులపై పత్రికల్లో కథనాలు వచ్చినప్పుడు మా త్రమే అధికారులు స్పందించి నామ మాత్రపు ఫైన్‌లతో వదిలి పెడుతున్నారనే ఆరోపనలు ఉన్నాయి. అప్పుడు కూ డా కొద్దిపాటి డంపులను సీజ్ చేసి మిగిలిన వాటిని పట్టించుకోకపోవడం వెనుక కారణాలేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ ఇసుక డంపులపై అధికారులు పూర్తి స్థాయి సర్వే నిర్వహించి అనుమతులు లేని డంపులను సీజ్ చేయాలని అక్రమాలకు పాల్పడేవారిని ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు సైతం అధికారులకు ఆదేశాలు జారీ చేసిన సంగతి విదితమే.

## కరెంటు షాక్‌తో మృతి

**ప్రజాపక్షం/రేగోడు:** మెదక్ జిల్లా రేగోడు మండల కేంద్రంలోని గజవాడ గ్రామంలో కుమ్మరి సంగయ్య 65 సంవత్సరాలు కరెంటు షాక్ తగలడంతో మృతి చేందాడు. ఎస్ఐ పోచయ్య కథన ప్రకారం సంగయ్య వ్యవసాయం చేసుకుంటూ జీవించేవాడు ఉద యం 7గంటల సమయంలో తన ఇంటి ముందు రేకుల షె డ్యూలో తన బట్టల బ్రష్‌ను తీసుకుంటుండగా ప్రమాదశాతం కరెంటు షాక్ తగలడంతో కింద పడడంతో వెనుక భాగంలో బలమైన దెబ్బ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు భార్య ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పోచయ్య తెలిపారు.

# సత్ప్రవర్తనే విజయానికి తొలిమెట్టు

### మెదక్ జిల్లా విద్యాధికారి విజయ




**ప్రజాపక్షం/వెల్దుర్తి:**మెదక్ జిల్లా వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి 10వ తరగతి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయ మాట్లాడుతూ, ఇక్కడ నేర్చుకున్న విద్య, మీరు పొందిన అనుభవం మీ భవిష్యత్తుకు మంచి మార్గదర్శకాలు, మీరు మీ కలలను సాకారం చేసుకోవడానికి, మీరు ఎన్నో విజయాలు సాధించడానికి మీ పాఠశాల మీకు అండగా ఉంటుందని ఆమె అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ, పదో తరగతి విద్యార్థులైన మీరు పాఠశాలకు తెచ్చిన ప్రగతి, మీరు చూపిన క్రమశిక్షణ, మీరు సాధించిన విజయాలు మా అందరికి గుర్తుండిపోతాయి. మీరు మన పాఠశాలకు అందించిన గౌరవం, మీరు చూపిన ప్రతిభ భావితరాలకు ఆదర్శం కావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల జిల్లా యువజన మరియు క్రీడల అధికారి గంగాల రమేష్, గ్రామ సర్పంచ్ ఆదర్ష్, ఉప సర్పంచ్ శ్రవణ్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మాధురి, అలాగే పాఠశాల ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాస్, నరసింహారెడ్డి, ఖదీర్, అమూల్య, అర్చన, విజయ్ మోహన్, జయసుధ, శైలజ, నవనీత, రాము, చార్లెస్, పద్మజ, సునీత, వాణిశ్రీ, వెంకట్ రెడ్డి, ధనరాజ్, రేణుక, రాధిక, సిఆర్పి రాజు, పిటిఐ యాదగిరి, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**ప్రజాపక్షం/నిజాంపేట్:**విద్యార్థి దశలో ఉపాధ్యాయులుగా వ్యవహరించడం తీపి జ్ఞాపకమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ అన్నారు. నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో గురువారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఇఓగా రాములు, ఎంఈఓ గా లతిక, హెచ్ఎం గా శ్రీవాణి వ్యవహరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థి దశలో ఉపాధ్యాయులు గా వ్యవహరించి ఉపాధ్యాయ వృత్తిపై అవగాహన కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీకొని వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/పాపన్నపేట:**పోలీసులకు పిర్యాదు చేసిన సంఘటన మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్థులు, పోలీసులు, కుటుంబీకుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామతీర్థం గ్రామానికి చెందిన కుర్మ సాయిలు (58) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నడు. కాగా గురువారం గ్రామంలో పలు విందులలో పాల్గొని మండల కేంద్రమైన పాపన్నపేటకు ఓద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో కామారెడ్డి జిల్లా నాగిరెడ్డి పేట మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన ఓ ఆటో మండల కేంద్రమైన పాపన్న పేట నుండి స్వగ్రామానికి అతివేగంగా వెళుతున్న క్రమంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం పై ఉన్న సాయిలుకు డి కొనడంతో కిందపడి గాయాలు కావడంతో ఆటో చాలకుడు క్షతగాత్రుణ్ణి చికిత్స నిమిత్తం పాపన్న పేట ప్రయివేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించి ఇంటి వద్ద వదిలి వెళ్ళగా రాత్రి నిద్రించిన మృతుడు శుక్రవారం ఉదయం నిద్ర లేవకపోవడంతో కుటుంబీకులు వెళ్ళి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గమనించి వెంటనే గ్రామస్తుల సహకారంతో పాపన్న పేట పోలీసులకు సమాచారం అందివ్వడంతో పాపన్న పేట పోలీసులు హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి మృతుడి భార్య నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతుడికి భార్య నాగమణి ముగ్గురు కుమారులు ఉన్నారు.

# పరీక్షల దృష్ట్యా చదువుపై పూర్తి ఏకాగ్రత పెట్టాలి

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**ప్రజాపక్షం/సంగారెడ్డి:**పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి పెట్టి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సూచించారు. శుక్రవారం జిల్లాలోని కంది మండలం కాశీపూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (మైనార్టీ) ను అంగన్‌వాడి కేంద్రం ఇందిరమ్మ, ఇండ్ల నిర్మాణాలను ఆకస్మికంగ పరిశీలించారు. మొదట పాఠశాలలో తరగతి గదులు, వాష్ రూములు , ఆవరణ పరిశుభ్రతను పరిశీలించిన కలెక్టర్ మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని స్పష్టంగా తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన కలెక్టర్ పి.ప్రావీణ్య పరీక్షలు దగ్గర పడుతున్నందున సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని ,క్రమ శిక్షణతో చదవి ఉత్తమ ఫలితాలను సాదించాలని సూచించారు. స్పెషల్ క్లాసులు జరుగుతున్నాయా సిలబస్ పూర్తి అయ్యిందా అనే అంశాలపై విద్యార్థుల నుండి వివరాలు తెలుసుకున్నారు. ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని కృషి తో ముందుకు సాగితే భవిష్యత్తులో మంచి అవకాశాలు లబిస్తాయని ప్రోత్సహించారు. పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించిన కలెక్టర్ ప్రతి రోజు శుభ్రత తప్పనిసిరగా ఉండాలని నిర్లక్ష్యం వహిస్తే సంబందిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించి అక్కడ మౌళిక వసతులు పిల్లలకు అందిస్తున్న ఆహారం, మెనూ అమలు, పరిస్థితులను పరిశీలించారు. చిన్నారులకు పంఫిణి చేసే షూలు అందరికి చేరాయా? అనే వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. తరువాత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షించిన కలెక్టర్ బిల్లుల చెల్లింపులో జాప్యం, లేకుండా చర్యలు తీసకోవాలని అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరతితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో మంజురైనా ఇండ్ల సంఖ్య నిర్మాణ దశలు, లబ్దిదారులు ఖాతాల్లో నిదుల జమ పరిస్థితులపై ఎంపిడిఓ హౌసింగ్ ఏఈలతో సమీక్ష నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లకు ఫోటో కాప్చరింగ్ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, పంచాయతీ సెక్రటరీ, ఇంజనీరింగ్ అధికారులు సంబందిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/నిజాంపేట్:**నస్కల్ రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ )సౌజన్యంతో సేంద్రియ వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీ శ్రీకాంత్ రైతులకు సేంద్రియ వ్యవసాయం యొక్క ఆవశ్యకతను వివరించడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను సేంద్రీయ వ్యవసాయం వైపు ప్రోత్సహించే విధంగా వివిధ పథకాలనుఅమలుచేస్తుందని తెలిపారు. అదే విధంగా వివిధ పంటలకు సంబంధించి తెగులు నివారణకు చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలను గురించి వివరించడం జరిగింది. అలాగే కల్వకుంట గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు రాజేశ్వర్ రెడ్డి సేంద్రియ వ్యవసాయం గురించి తన అనుభవాలను రైతులతో పంచుకోవడం జరిగింది. జీవామృతం తయారీ మరియు వానపాముల పెంపకం గురించి రైతులకు విపులంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో సోమలింగారెడ్డి, ఏఈఓ శ్రీలత, ఎఫ్‌పిఓ సభ్యులు, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## కెసిఆర్ చొరవతో... ప్రగతి సాధిస్తున్న గజ్వేల్ పట్టణం

**ప్రజాపక్షం/గజ్వేల్:**మాజీ సిఎం, గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ ప్రత్యేక చొరవతో గజ్వేల్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం గజ్వేల్ లో అకిర స్కిన్ క్లినిక్ ఆసుపత్రిని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అపరిమిత నిధులు వెచ్చించి అన్ని రంగాల్లో తీర్చిదిద్దగా, రైల్వే లైన్ ఏర్పాటు, రోడ్ల విస్తరణ, సమీకృత భవన సముదాయం, వెజ్ నాన్ వెజ్ మార్కెట్, మహతి ఆడిటోరియం, ఎడ్యుకేషన్ హబ్, వివిధ ఆసుపత్రులు తదితర వాటిని కేసీఆర్ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపినట్లు గుర్తు చేశారు. అప్పట్లో పడిన అడుగులు నేటి అభివృద్ధికి మార్గం కాగా, త్వరలోనే గజ్వేల్ నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెంది ప్రధాన పట్టణాలకు దీటుగా రూపుదిద్దుకోనున్నట్లు తెలిపారు. సకల హంగులతో ఏర్పాటైన అకిర ఆసుపత్రిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, తక్కువ ఫీజుతో వైద్యులు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మాభాయి నర్సింగరావు, కౌన్సిలర్ గోలి మమత సంతోష్ గుప్త, వైద్యులు డాక్టర్ శ్రీరంగం, డాక్టర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ప్రతిభ అభినందనీయం

**ప్రజాపక్షం/రామాయంపేట:**జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని వివేకానంద విద్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రాజెక్టులను పరిశీలించిన జిల్లాసైన్స్ అధికారి రాజిరెడ్డి చిన్నారుల ప్రతిభ అభినందనీయమని విద్యార్థులను అభినందించారు. అంతకుముందు ఆయన ప్రాజెక్ట్ ప్రదర్శనను ప్రారంబించారు. ఈసందర్బంగా విద్యార్థులు తయారు చేసిన సుమారు 2వందలకు పైగా ప్రాజెక్టులను చూసి విద్యార్థులను వాటిపై ప్రశ్నలు వేసి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ మనం చేసే ప్రతి పనిలో సైన్స్ ఉంటుందన్నారు. సైన్స్ లేనిదే ప్రపంచంలో ఏపని చేయలేమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఫారెస్ట్ రేంజర్ విద్యాసాగర్ మట్టి లేకుండా నీటితో పండించే వ్యవసాయ పద్దతులపై చేసిన ప్రాజెక్టను ఆసక్తిగా తిలకించారు. ఎక్సైజ్ సిఐ నరేందర్, ఎస్ఐలు విజయ్ సిద్దార్థ్, హరీష్, మండల విద్యాదికారి శ్రీనివాస్, పాఠశాల ప్రదానోపాద్యాయులు ఎం.రాంకుమార్, ఉపాద్యాయులు రాంప్రసాద్, నీరజ, జ్యోతికతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ముంపు బాధితులకు పార్టీలకతీతంగా న్యాయం చేయాలి

**ప్రజాపక్షం / గజ్వేల్:**గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజలకు పార్టీలకు అతీతంగా న్యాయం చేయాలని బిఆర్ఎస్ పార్టీ నేత నేతి చిన్న సంతోష్ గుప్త అన్నారు. శుక్రవారం నిర్వాసితులు కలిసి మున్సిపల్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేసిన సందర్భంగా వారు మాట్లాడారు. సర్వం కోల్పోయిన నిర్వాసితులకు గజ్వేల్ పట్టణ శివారులో ఆశ్రయం కల్పించగా, ఆరేండ్ల ఇంటి పన్ను చెల్లించాలని మున్సిపల్ అధికారులు వత్తడీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. నిర్వాసిత ప్రాంతాల్లో సమస్యల పరిష్కారం, వారికి రావాల్సిన పెండింగ్ ప్యాకేజీలు అందిన తర్వాతనే సున్నిత అంశాలపై ఆలోచించాలని సూచించారు. ముఖ్యంగా అక్కడ నెలకొన్న సమస్యలు మున్సిపల్ పాలకమండలి పరిష్కరించాలని, కనీసం మున్సిపల్ లో ముంపు గ్రామాల పరిగణలోకి తీసుకోవాలని కోరారు.

# ప్రజల భద్రతే మా ధర్మం, సురక్షిత ప్రయాణమే మా లక్ష్యం

ట్రాఫిక్ నిబంధనలు
వాహనదారులకు రక్షణ
-మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించిన
ఎస్‌పి పరితోష్ ఫంకజ్

ప్రజాపక్షం/సంగారెడ్డి:అరైవ్ అలైవ్ 2026 రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా ఈ రోజు తేది 27.02.2026 న జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శన గర్ కాలనీ పస్తాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను జిల్లా ఎస్‌పి పరితోష్ ఫంకజ్ ప్రారంభించారు. అనంతరం ఎస్‌వి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మెగాఐ చెక్ అప్ మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమమే అరైవ్ అలైవ్ 2026 అని అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాలలో జహీరాబాద్ ఒకటని ఇతర రాష్ట్రాలను కలుపుతూ ఉన్న జాతీయ రహదారుల వలన ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉంటుందని , ఈ సమస్యను తగ్గించేకుందుకు ఆదర్శనగర్ కాలనీ పస్తాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. అరైవ్ ,అలైవ్ 2026 కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులు స్కూల్ బస్సులు ,లారీలు ,ఆటోలు, నడిపే డ్రైవర్లకు కంటి చూపు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చూపులో లోపాలు ఉన్న వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఖచ్చితమైన కంటి చూపు ఉన్నప్పుడే ఎలాంటి పరిస్థితుల్లోనైనా సురక్షితంగా డ్రైవింగ్ చేయగలమని అన్నారు. ప్రతి రోజు పాఠశాలలు ,కళాశాలలు ,కార్యాలయాలకు వెళ్లే ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడంలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. వాహనాలను పరిమిత వేగంలో నడుపుతూ ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని సూచించారు. అతి వేగం ప్రమాదకరమని గుర్తు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం మీకే కాకుండ మీకుటుంబ సభ్యులకు తొటి వాహనదారులకు కూడా రక్షణ కల్పిస్తుందని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో కుటుంబ యజమానిని కోల్పోతే ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుదని గుర్తు చేశారు. డ్రైవర్లు వాహనాల కండిషన్‌ను తరచు తనిఖీ చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. మద్యం మత్తులో ఏకాగ్రత కోల్పోవడం వల్ల ప్రమాదాలకు దారితీయవచ్చని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అనంతరం ట్రాఫిక్, నిబంధనలు పాటించాలనే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డిఎస్‌పి సైదా నాయక్, ఇన్‌స్పెక్టర్లు శివలింగం, హనుమంతు, మున్సిఫల్ చైర్మెన్ యూనస్ , వైస్ చైర్మెన్ శిరిషా, సురేందర్ రెడ్డి, కమిషనర్ క్షేత్రం ఆర్‌టిసి డిపో మేనేజర్ స్వామి, మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ వెంకటయ్య, టౌన్ ,రూరల్ ఎస్‌ఐలు వినయ్, కుమార్, కాశీనాథ్ తదితర సబ్ డివిజన్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతాం...

మున్సిపల్ చైర్మెన్ గజవాడ లావణ్య

ప్రజాపక్షం/రామాయంపేట:పట్టణ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతామని రామాయంపేట మున్సిపల్ చైర్మెన్ గజవాడ లావణ్య అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు పట్టణంలో ముంపుకు గురవుతున్న 11, 12వ వార్డులో అభివృద్ధి పనుల నేపథ్యంలో డిఈ మహేష్ బృందంతో కలిసి పాలకవర్గ సభ్యులు పర్యటించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వార్డును అభివృద్ధి చేస్తామన్నారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు సహకారంతో పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందుంచుతామని ప్రకటించారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మెన్ పోచమ్మల నవీనీత, కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, దేవుని రంజిత్, పుట్టి సందీప్, గుగ్గోతు రవి, బైరం స్వప్న, డాకి శ్యామల, చౌదరి చరిత, మద్దెల మాదవి, కొక్కు ప్రవీణ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పాలన దినోత్సవం

ప్రజాపక్షం/కొడిపల్లి:మండల కేంద్రం లోని ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ బాలుర ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం రోజున స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు స్వయంపాలన దినోత్సవం లో భాగంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. డిటిడిఓ గా కిరణ్ హెచ్‌డబ్ల్యుఓ గా సుమన్ ఉపాధ్యాయులుగా హర్ష వర్ధన్, లక్ష్మణ్, కార్తీక్, అరవింద్, సిద్ధార్థ్, వంశీ, మాయ, శరత్, పవన్, రాహుల్, ఈశ్వర్, శ్రీకాంత్, రామ్ చరణ్, తరుణ్, నర్సింగ్ కుమార్, ఏఎన్ఎం గా ప్రదీప్, పీఈటీగా జగదీష్, విధులు నిర్వహించారు. బోధనలో ప్రతిభ కనబరిచిన వారికి హెచ్‌డబ్ల్యుఓ జయరాజ్ ఉపాధ్యాయుల బృందం బహుమతులను అందజేశారు.

బదిలీపై వెళ్లిన సిఆర్టీ ఉపాధ్యాయుడు దుర్గయ్యకు సన్మానం

గత రెండు సంవత్సరాలుగా ఆశ్రమ పాఠశాలలో సిఆర్టీ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహించి శంకరంపేట్ బదిలీపై వెళ్లడంతో ఉపాధ్యాయులు దుర్గయ్య ను ఉపాధ్యాయుల బృందం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యుఓ జయరాజు ఉపాధ్యాయుల బృందం తదితరులున్నారు.

# హరీష్‌రావు సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరికలు



ప్రజాపక్షం/రామాయంపేట:పట్టణానికి చెందిన కాంగ్రెస్, బిజెపి నాయకులు మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి సమక్షంలో శుక్రవారం బిఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దివంగత రొయ్యల పోచయ్య కుమారులు నవీన్, మదుకర్‌తో పాటు రాచూరి శ్రీనివాస్, మదునాల శ్రీకాంత్, ఎల్టీ అరుణ్‌కుమార్, రొయ్యల శివ, వంశీ, శ్యాంతో పాటు పలువురు సిద్దిపేటలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి హరీష్ సమక్షంలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు ఉమా మహేశ్వర్, హస్నొద్దీన్, పోచమ్మల అశోక్, పొల్కం నాగార్జున, శ్రీకాంత్‌సాగర్, పాతూరి సాయి, బసన్నపల్లి శ్రీనివాస్, జొన్నలబాలు, మద్దూరి బాను,కొడపర్తి నిరంజన్, అల్లాడి వెంకటి, దేవల్లి వినయ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పీఠం చేజిక్కినా... ఓడిన వార్డులకు బాధ్యులెవరు..?

ప్రజాపక్షం/రామాయంపేట:మున్సిపల్ ఎన్నికల్లో రామాయంపేటలో 12 వార్డులకు గాను ఎనిమిది స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొంది మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకున్నా ..... ఓడిన నాలుగు స్థానాలకు బాధ్యులెవరనే ప్రశ్న ఇప్పుడు రామాయంపేట కాంగ్రెస్‌లో జరుగుతున్న చర్చ. ఓ వైపు అధికారం, మరోవైపు ఎమ్మెల్యే రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కౌన్సిలర్ గజవాడ నాగరాజు, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ చిట్కుల మహిపాల్‌రెడ్డిలతో పాటు స్థానిక నాయకులు అనునిత్యం గెలుపుకోసం అహర్నిశలు కృషి చేసిన వారే. అయినప్పటికి 2, 5,8,10వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మాందాపురం సుకుమార్, ఏసుగూరి పుష్పాంజలి రమేష్‌రెడ్డి, కన్నాపురం రమేష్‌గౌడ్, ఎనిశెట్టి శ్రీవాణి అశోక్‌లు పరాజయం పాలయ్యారు. అభివృద్ధి మంత్రం, అధికార బలం ఉన్నప్పటికీ అభ్యర్థుల ఎంపికలో జరిగిన పొరపాట్లు, అంతర్గత పరిణామాలు, ఓటమికి ప్రదాన కారణాలని రాజకీయ విశ్లేషకులు బావిస్తున్నారు. 2వ వార్డులో కేవలం 47 ఓట్ల దూరంలో కాంగ్రెస్ అభ్యర్థి వెనుకబడిపోయాడు. ఇక్కడ అభ్యర్థి ఎంపికలో తప్పు జరిగిందని పార్టీ నాయకులే పెదవి విరుస్తున్నారు. స్థానిక సామాజిక, రాజకీయ సమీకరణాలను విస్మరించి అభ్యర్థిని ఖరారు చేయడమే పరాజయానికి దారితీసిందని అంటున్నారు. 5వార్డులో కాంగ్రెస్ అభ్యర్థికి 173 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ పోటీ చేసిన అభ్యర్థి ఏసుగూరి పుష్పాంజలి భర్త ఏసుగూరి రమేష్‌రెడ్డి పార్టీలో బలమైన నాయకుడిగా గుర్తింపుపొందాడు. అయినప్పటికి ఆయన స్వగ్రామం కోమటిపల్లి కావడంతో నాన్‌లోకల్ కార్డును ప్రత్యర్థులు బలంగా ప్రయోగించడం ఓటర్లను ప్రభావితం చేసిందని చెప్పవచ్చు. 8వ వార్డులో ముందు నుండి బిజెపి అభ్యర్థి గెలుస్తాడనే ప్రచారం జోరుగా సాగడంతో అభ్యర్థిని నిలబెట్టిన తీరు కేవలం నామమాత్రపు పోటీ కోసమే అన్నట్లు ఉంది. ఇక్కడ కేవలం 17 ఓట్లు మాత్రమే కాంగ్రెస్ పార్టీకి పోలయ్యాయి. ఈ ఎన్నికల్లో అత్యంత చర్చనీయాంశమైన వార్డు 10వ వార్డు ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎనిశెట్టి శ్రీవాణి అశోక్ గుప్తాను అధిష్టానం బరిలో నిలిపింది. గత మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచి వార్డు అభివృద్ధి కోసమే పార్టీ మారుతున్నాం అంటూ ప్రకటించి బిఆర్ఎస్‌లో చేరారు. ఈ ఎన్నికల్లో చివరి వరకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం పోరాడినా ఫలితం దక్కకపోవడం తప్పనిసరిగా పార్టీ అభ్యర్థికి మద్దతు ప్రకటించాల్సి రావడం అనూహ్యంగా జరిగిపోయాయి. ఎన్నికల ప్రచారంలో ఆయనే ముందుండి అధికార పార్టీకి ఓటేస్తే అభివృద్ధి జరుగుతుందని చెప్పడం ప్రజలు వాటిని నమ్మలేదు. గతంలో అవకాశం ఉన్నా చేయని వారు ఇప్పుడు చేస్తామంటే ఎవరు నమ్ముతారని ఓటర్లు చెయ్యికి చేతివ్వడంతో కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి పాలయ్యారు. ఈ నాలుగు స్థానాల ఓటమిపై అధిష్టానం ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉంది.




# కేజీవాల్‌పై కేసులు బిజెపి కుట్ర

ప్రజాపక్షం/నేలకొండపల్లి:ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజీవాల్‌పై తప్పుడు కేసులు బిజెపి కుట్రేనని ఆమ్‌ఆద్మీపార్టీ పాలేరు ఇంచార్జీ పసుమర్తి శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్ న్యాయస్థానం క్లీన్ చీట్ ఇచ్చిందని అన్నారు. నీతి, నిజాయితీగా ఉన్న వారిని దెబ్బతీయాలని బిజెపి అనేక కుట్రలు పన్నారని అన్నారు. కానీ ప్రజాస్వామ్యంలో న్యాయం గెలిచిందని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న 5 రాష్ట్రాల లో బిజెపి కి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను వాడుకుని ప్రజల నిధులు దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వామ్యం ను భూనీ చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా బిజెపి తీరు మారాలని, ప్రజ సమస్యలపరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు.

# వినూత్న ఆలోచనలతో... విద్యార్థుల అద్భుత ప్రదర్శనలు

ప్రజాపక్షం / గజ్వేల్:వినూత్న ఆలోచనలతో విద్యార్థులు అద్భుత ప్రదర్శనలకు శ్రీకారం చుట్టినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. గజ్వేల్ సాయి జిడిఆర్ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గ్రామీణ విద్యార్థులు తమలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయగా, దైనందిన జీవితంలో అవి నిత్య కృత్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా కంప్యూటర్ నుండి ఏఐ యుగం దిశగా అడుగులు పడుతుండగా, విద్యార్థులు నైపుణ్యతకు పదును పెట్టి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. మారుతున్న కాలానుగుణంగా నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని, భిన్నమైన ఆలోచనలతో ముందుకెళ్తూ మానసిక సామర్థం పెంచుకొని పరిష్కార మార్గాలను అన్వేషించాలని చెప్పారు. అయితే సైన్స్ నిత్య జీవితంలో భాగం కాగా, ఈ ప్రదర్శనలు వాస్తవికతకు అద్దం పట్టడంతో పాటు ప్రాణం పోసినట్లు చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు పోటీ పడుతూ చక్కటి ప్రతిభ చాటుతుండగా, పదిలో శతశాతం ఫలితాలు సాధించి జిల్లాను అగ్రగామిగా నిలపాలని కోరారు. కరోనా వంటి విపత్కర సమయాల్లో గ్రామీణ ప్రైవేటు పాఠశాలలు నిలదొక్కుకోగా, 90 శాతం ప్రైవేట్ విద్యాసంస్థలు సేవా భావంతో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ ప్రదర్శనలతో గ్రామీణ వాతావరణాన్ని ఉట్టిపడేలా చేయగా, హాజరైన ప్రముఖులు, ఆయా పాఠశాల విద్యార్థులను మంత్రముగ్ధులను చేసినట్లు వివరించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డిని పాఠశాల నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.



# కవితపై అక్రమ కేసుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు

ప్రజాపక్షం / గజ్వేల్:లిక్కర్ కేసులో జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత కడిగిన ముత్యంలా బయటపడగా, ఆమె పడిన మానసిక క్షోభకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి ముదిరాజ్ హెచ్చరించారు. శుక్రవారం ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టు కవితను నిర్దోషిగా ప్రకటించగా, ఆమెపై సిబిఐ మోపిన అభియోగాలన్నింటిని కొట్టివేసినట్లు తెలిపారు. సిబిఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్ ఇచ్చిన తీర్పుతో దేశ ప్రజలకు చట్టాలు, కోర్టులపై మరింత నమ్మకం పెరిగిందని అన్నారు. కవితకు కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడంతో ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా సిబిఐ అక్రమంగా లిక్కర్ కేసు నమోదు చేసినట్లు అర్థమవుతుందని విమర్శించారు. సిబిఐ వంటి రాజ్యాంగ సంస్థ పలువురి వత్తిడితో అక్రమంగా కేసు పెట్టి కవితను జైలు పాలు చేయడం సిగ్గుచేటు కాగా, ఇందులోని సూత్రధారులు, పాత్రధారులకు తగిన బుద్ధి చెప్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో జాగృతి మరింత ఉత్సాహంతో పనిచేయనుండగా, బీసీల హక్కుల సాధన, 42 శాతం రిజర్వేషన్ తదితర అంశాలపై రాజీలేని పోరాటం చేస్తామని వివరించారు.

# రాంపూర్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

ప్రజాపక్షం/నిజాంపేట:నిజాంపేట మండలంలోని రాంపూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున ఘనంగా స్వపరిపాలన దినోత్సవ నిర్వహించడం జరిగిందని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి చక్కగా బోధించారని, హెచ్ఎం గా నాంచారి రోహిత్, డీఈవోగా కన్నా అర్పిత, ఎంఈఓగా జిశాన్ ఉపాధ్యాయులుగా అజయ్, రహీం, అరవింద్, నితీష్ గౌడ్, నితిన్ చరణ్, దనేష్, సృజన, ఆలియ, మధుకర్ పిఈటిగా మహీధర్ అటెండర్ గా యాదారం యశ్వంత్ వ్యవహరించారని పాఠశాల హెచ్ఎం పద్మారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఏపీసీ చైర్మన్ యాదమ్మ ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్, సుకన్య, నరేష్, చంద్రకాంత్, కుమారస్వామి, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఆర్‌లో ఫ్లేవర్ ఫియస్టా

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగ ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్లేవర్ ఫియస్టా పేరుతో విధ్యార్థులు తెలంగాణ సాంప్రదాయ వంటకాలను ప్రదర్శించారు. ఈకార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.రామకృష్ణ ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులలో ఆహారం పట్ల అవగాహన, వివిధ ఆహార పదార్థాలలోని పోషకాలకు సంబంధించిన సమాచారం అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైఫ్ సైన్సెస్‌కు చెందిన విధ్యార్థులు దాదాపు 60 రకాల వివిధ ఆహార పధార్థాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె. కిరణ్మయి, వైస్ ప్రిన్సిపల్స్ టి.రాజయ్య, పి.నితిన్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డితో పాటు జంతుశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ తోట మహేష్, డి.రవీంద్ర రావు, సమతా, ప్రీతి, చరణ్, కళాశాల అధ్యాపకులు, విధ్యార్థులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా జంతుశాస్త్ర విభాగాన్ని కళాశాల ప్రిన్సిపల్, టిజిసిజిటిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి అభినందించారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు పట్టివేత



**ప్రజాపక్షం/కొత్తపల్లి:**కరీంనగర్ రూరల్ పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బొమ్మకల్ గ్రామానికి చెందిన పోగుల సంపత్ అనే వ్యక్తి తన ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. బొమ్మకల్ గ్రామంలోని లారీ అసోసియేషన్ చౌరస్తా వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ట్రాక్టర్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

# శంకరపట్నంలో....



**ప్రజాపక్షం/శంకరపట్నం:**శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామ శివారులో శుక్రవారం అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకుని కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన మేరకు కోర్కల్ గ్రామానికి చెందిన సంగి రాజు, నేదురు కనుకయ్య ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా కాచాపూర్ గ్రామ శివారులో పట్టుకుని ట్రాక్టర్‌ను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కోరుట్లలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం

## జిల్లా ఎస్‌పి అశోక్ కుమార్

**ప్రజాపక్షం/కోరుట్ల :** రోడ్డు ప్రమాదాల నివారణను ప్రధాన లక్ష్యంగా తీసుకుని పోలీస్ శాఖ చేపట్టిన "అరైవ్ ఆలైవ్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ వాహనాల డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ గారు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా "Arrive Alive – A Campaign for Safer Roads in Telangana" అనే ప్రత్యేక రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని 1 st ఫేజ్ ని వియవంతగా పూర్తి చేసుకొని రెండవ ఫేజ్ ని ఈ నెల 22 నుంచి 28 వరకు జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని ప్రజల్లో అలవాటు చేయడం, గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇందులో బాగంగా ఈరోజు వాహనాల డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని అన్నారు.డ్రైవింగ్ సమయంలో స్పష్టమైన చూపు లేకపోతే, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ సైన్ బోర్డులు, ముందున్న వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని ఎస్పీ గారు హెచ్చరించారు. అవసరమైన డ్రైవర్లకు తగిన సూచనలు ఇచ్చి,చూపు సమస్యలు గుర్తించిన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేయడంతో పాటు అవసరమైన మందులు కూడా పంపిణీ చేశారు. అవసరమైతే తదుపరి చికిత్స కోసం సంబంధిత ఆసుపత్రులకు రిఫర్ చేసే ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. డివిస్పి రాములు కోరుట్ల సీ.ఐ సురేష్, ఎస్.ఐ చిరంజీవి, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రేగొండ రాజేష్,డాక్టర్ లు సంపత్ కుమార్ ,సుమన్, సమీర్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు – జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరుమల గంగాధర్ వసంత, వైస్ చైర్మన్ షాహిద్ ఉల్ అహద్, కార్యదర్శి ,పోలీస్ సిబ్బంది, 200 మంది డ్రైవర్లు పాల్గొన్నారు.

# కౌమార విద్యపై ఉపాధ్యాయులకు అవగాహన

**ప్రజాపక్షం/కరీంనగర్:**జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో జిల్లా స్థాయిలో కౌమార విద్యపై ఉపాధ్యాయులకు శిక్షణ, విద్యార్థులకు పోస్టర్ మేళా పోటీలు కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించారు. జిల్లాలోని 63 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, 4 కేజీబీవీ, 5 మోడల్ స్కూల్స్ , 8 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కౌమార విద్యా కార్యక్రమంలో భాగంగా కౌమార దశలో బాలబాలికలకు కలిగే శారీరక, మానసిక, భావోద్వేగ, సామాజిక మార్పుల గురించి అవగాహన కల్పించారు.ఈ దశలో వారికి అవసరమైన జీవన నైపుణ్యాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్ఓ హెచ్ఐవి ఆర్టిఐ, ఎస్టీఐఐ సంక్రమిత వ్యాధుల గురించి, మాదకద్రవ్యాల దుర్వినియోగం గురించి, లైంగిక వేధింపుల నివారణ గురించి ఆరోగ్యము, పరిశుభ్రత గురించి, భావవ్యక్తీకరణ ద్వారా వ్యక్తుల మధ్య ఆరోగ్యవంతమైన సంబంధాలు ఏర్పాటు చేసుకోవడం మరియు కౌమారానికి సంబంధించిన వివిధ అంశాలపై పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు పోస్టర్ మేళా నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు మరియు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సుధ, విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ కోఆర్డినేటర్ కె అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్ష శిబిరం



**ప్రజాపక్షం/కరీంనగర్:**రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు చేపట్టిన Arrive Alive కార్యక్రమంలో భాగంగా డ్రై వర్ల కోసం నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష శిబిరం విజయవంతమైంది. పోలీస్ శాఖ,లయన్స్ క్లబ్ ఆఫ్ బాలాజీనగర్ సంయుక్తంగా నిర్వహించిన మెగా శిబిరంలో 448 మ ంది డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకున్నారు. నగరంలో ని ప్రముఖ కంటి ఆసుపత్రులు ఈ శిబిరంలో పాల్గొని డ్రైవర్లకు అత్యాధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించారు. ప రీక్షల అనంతరం అవసరమైన డ్రైవర్లకు లయన్స్ క్లబ్ ఆఫ్ బాలాజీనగర్ తరఫున 200 కళ్లద్దాలు, 200 కంటి చుక్కల మందులను ఉచితంగా అందజేశారు. అలాగే, రేకుర్తి కంటి హాస్పిటల్ సుమారు 50 మందికి ఉచిత సర్జరీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, సురక్షిత చూపు సురక్షిత డ్రైవింగ్ సురక్షిత గమ్యం అనే నినాదంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. డ్రైవర్లకు కంటి చూపు సరిగ్గా ఉండటం వ ల్ల రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సు నీల్, అడిషనల్ డీసీపీ భీం రావు, ఏసీపీ లు వెంకటస్వామి, విజయకుమార్, ఇన్స్పెక్టర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ బాలాజీనగర్ తరఫున ప్రెసిడెంట్ లయన్ ఏ.రవీందర్ రెడ్డి, వి.రాధాకృష్ణ రెడ్డి, వెంకట రమణ రెడ్డి, గౌతమ్ మరియు హెచ్.రాజిరెడ్డి పాల్గొన్నారు.

# కవితపై క్లీన్ చీట్ ఇచ్చినందుకు జాగృతి నాయకుల సంబరాలు



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితపై కోర్టు క్లీన్ చీట్ ఇచ్చినందుకు కరీంనగర్‌లో జాగృతి ఆధ్వర్యంలో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ కవిపై పెట్టిన తప్పుడు కేసుతో ఇబ్బందులు పెట్టాలని చూస్తే ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కేసును కొట్టివేయడం సంతోషకరమన్నారు. సిబిఐ పెట్టిన లిక్కర్ కేసులో స్కాం లేదని కోర్టు తీర్పు ఇచ్చిందని వారు పేర్కొన్నారు. ఇదంతా కేంద్ర ప్రభుత్వం కావాలని రాజకీయంగా దెబ్బకొట్టడం కోసమే తప్పుడు కేసులకు పాల్పడిందని, ఈ కేసులో కవితతోపాటు కేజ్రీవాల్, మనీష్ సిసోసిడా అందరికీ క్లీన్ చీట్ వచ్చిందని అన్నారు. నిజం నిప్పులాంటిదని, ఎప్పటికైనా ధర్మం గెలుస్తుందనడానికి నిదర్శనమన్నారు. తెలంగాణ ఆడబిడ్డపై అక్రమ కేసులు పెట్టిన కేంద్ర ప్రభుత్వానికి న్యాయస్థానంలో చెప్పుదెబ్బలాంటి తీర్పు వచ్చిందని, తెలంగాణ ప్రజలు రాబోయే కాలంలో అక్రమ కేసులు పెట్టిన కేంద్ర ప్రభుత్వాన్ని ఓటుతో బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, ఆదివాసం విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, జిల్లా మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అక్కం శివరాణి, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, జిల్లా సీనియర్ నాయకులు వరాల శ్రీనివాస్, రంగరవేణి లక్ష్మ ణ్, పిన్నింటి సంగీత రెడ్డి, యండి సల్క, పూదరి రాజేశ్వరి గౌడ్, కుర్ర పోచయ్య, గాలిపల్లి రత్నాకర్ చారి, యండి హుస్సేన్ , జంగ అపర్ణ, బండ అశోక్, సంతోష్ యాదవ్, కుర్ర కౌసిక్, బాసవేణి రాజేందర్, కొత్తూరి రఘు, గుండేటి తిరుపతి, పూసాల పవన్, ఎండి రజీ తదితరులున్నారు.

# జనసేన సభ్యత్వ నమోదులో కరీంనగర్‌ను అగ్రభాగాన నిలుపుతాం

## జనసేన పార్టీ సభ్యత్వ నమోదు పార్లమెంట్ కో– ఆర్డి-నేటర్ బేతి మహేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రారంభించి , సభ్యత్వ నమోదుకు రూ.2 కోట్లు విరాళం అందించి, తొలి సభ్యత్వాన్ని పవన్ కళ్యాణ్ తీసుకున్నారని నూతనంగా నియామకమైన కరీంనగర్ పార్లమెంట్ సభ్యత్వ నమోదు కో ఆర్డినేటర్ బేతి మహేందర్‌రెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. జనసేన పార్టీ భావజాలాన్ని లోతుగా అర్ధం చేసుకుని పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేందుకు ఎవరైతే ముందుకు వచ్చి పార్టీ సభ్యత్వం తీసుకుంటారో వారిని ఉద్యమి గా పార్టీ పోరాటానికి మరింత బలాన్ని అందించి నవతరంలో ప్రేరణ కలిగించి పార్టీ సిద్ధాంతలకి ఆకర్షితులను చేసి సభ్యత్వ నమోదు చేసేవారిని సాధక్‌గా, జనసేన పార్టీ చేస్తున్న ప్రజారాజకీయ పోరాటానికి పరోక్షంగా తమ వంతు సమయాన్ని, ఆర్థిక, సాంకేతిక, సేవా, మేధాశక్తిని సహాయ సహకారాలు అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసేవారిని ప్రధాతగా పిలుస్తామని పవన్ కళ్యాణ్ ప్రకటించడం జరిగిందని తెలిపారు. జనసేన పార్టీ సభ్యత్వ నమోదులో ప్రైవేట్ ఉద్యోగులను, వివిధ రకాల యూనియన్‌లను వివిధ కుల సంఘాలను, చిన్న వ్యాపారాలు , వీధి వ్యాపారాలు, వర్తక, వాణిజ్య వ్యాపారాలు చేసుకునే వారి నుంచి కూలీ పనులు చేసుకునే వారిదాకా, యువత, మహిళలను భారీ సంఖ్యలో ఈ సభ్యత్వ నమోదు ప్రక్రియలో భాగస్వాములు చేయడమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తామని, ఇంత మొత్తం బీమా ఏ రాజకీయ పార్టీ ఇవ్వడం లేదని పేర్కొన్నారు. కరీంనగర్‌ను తెలంగాణలోనే సభ్యత్వ నమోదులో అగ్రబాగాన నిలుపుతామని తెలిపారు. అభివృద్ధి ముసుగులో జరుగుతున్న పనులలో అవకతవకలపై, అవినీతి అక్రమాలపై ఎప్పటికప్పుడు నిలదీస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేయడమే లక్ష్యంగా జనసేన పార్టీ పనిచేస్తుందన్నారు. నగరపాలక సంస్థ మొదటి సర్వసభ్య సమావేశంలో అడ్డంగా ఉన్న ఈద్గా గోడను తొలగించాలని తీర్మాణం చేసి ఆమోదం తెలిపే విదంగా మంత్రి బండి సంజయ్ కుమార్ పాలకవర్గానికి సూచించాలని డిమాండ్ చేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో జనసేన పార్టీ నాయకులు కందుల రాజిరెడ్డి, శివారెడ్డి, పెంటాల మహేష్, పొన్నాల తిరుపతి, వొడ్నాల రాజు, జంగ మహేష్, వీర్ల శ్రీనివాస్, సిరిసిల్ల రాము, కందకట్ల స్వరూప, చింటు తదితరులున్నారు.

# అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో ఆల్ఫోర్స్ విద్యార్థులకు బంగారు పతకాలు



**ప్రజాపక్షం/కొత్తపల్లి:**కరీంనగర్‌లోని కొత్తపల్లిలోగల అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ విధ్యార్థులు అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో బంగారు పతకాలు సాధించారు. ఈ సంధర్భంగా విధ్యార్థులను అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అభినందించి మాట్లాడారు. విధ్యార్థులకు గణిత శాస్త్రం పట్ల పట్టు సాధింపచేయడానికి, వాటిలోని విషయాల పట్ల సంపూర్ణంగా అవగాహన కలిగించడానికి వివిధ స్థాయిలలో పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విధ్యార్థులకు అత్యుత్తమ శిక్షణతో ప్రశంసనీయమైన విజయాలు సాధించడం జరుగుతుందని హర్షం వ్యక్తం చేస్తూ ఇటీవల కాలంలో ఎస్ఓఎఫ్ వారు నిర్వహించినటువంటి అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో పాఠశాలకు చెందిన పలువురు విధ్యార్థులు అసమాన ప్రతిభను కనబరిచారని తెలిపారు. బంగారు పతకాలను సైతం కైవసం చేసుకోవడం గొప్ప విషయమని తెలిపారు. విజేతలు వశ్విత, అక్షయ(3వ), ఎస్.అయాన్, జతిన్ సిద్దార్థ, వి.తేజస్ (4వ), పి.మయాంక్ రెడ్డి, పి.రిత్విక్‌రెడ్డి, పి.సాద్విని(5వ), బి.కార్తికేయ గౌడ్, కె.క్రిసిక్ ప్రిన్స్ , కె.సమర్థ్ (6వ), బి.స్నితిక్, జి.సాయి ప్రణవి, జి.సహాంస్ (7వ) విధ్యార్థులు బంగారు పతకాలు గెలుచుకున్నారని హర్షం వ్యక్తం చేస్తూ విజేతలకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.